రెడీమిక్స్ ప్లాంట్లతో ప్రాణాలకే ముప్పు

- విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్న పొల్యూషన్ బోర్డు
- ప్రజలు వ్యతిరేకిస్తున్నా మారని తీరు
- పంట పొలాలు కనుమరుగు
- కాసుల నీడన పొల్యూషన్ కంట్రోల్ సంస్థ
- మణికొండలో రెడీమిక్స్ ప్లాంట్లను మూసివేయాలని అధికారులకు బీఆర్ఎస్ నేతల విన్నపం



రెడీమిక్స్ ప్లాంట్లను తొలగించాలంటూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను కలిసిన ది సిటిజెన్ కౌన్సిల్ సభ్యులు, స్థానికులు

మణికొండ, నవంబర్ 8: కాలుష్య రహిత సమాజం కోసం పాటుపడుతున్నామంటూ ఓ వైపు పాలకులు చెబుతున్నా...క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకుపచ్చని పంట పొలాల పక్కన ఎలాంటి అనుమతులు లేకున్నా రెడీమిక్స్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని వ్యవసాయాన్ని పూర్తిగా కనుమరుగు చేసేశారు. అంతటితో ఆగకుండా నివాసముంటున్న ప్రాంతాల్లోనూ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఇప్పుడు ప్రజల ప్రాణాలకే ప్రమాదకరమైన పరిస్థితులను తీసుకొస్తున్న పరిస్థితులు మణికొండ మున్సిపాలిటీలో చోటుచేసుకుంది.

● కొన్ని రోజులుగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాలు పచ్చని పంటలకు నెలవుగా ఉండేవి. కానీ రెడీమిక్స్ ప్లాంట్ల ఏర్పాటుతో ఈ ప్రాంతాల్లో వ్యవసాయం పూర్తిగా కనుమరుగైంది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ రెండు గ్రామాల పరిధిలో యథేచ్ఛగా రెడీమిక్స్ ప్లాంట్ల కొనసాగింపుతో ప్రస్తుతం వ్యవసాయం కనిపించకుండాపోయింది. ఫలితంగా ఈ ప్రాంతంలో అన్నదాతలు నిత్యకూలీలుగా పనుల్లోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. కారణంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల ఉదాసీనత నిర్లక్ష్యం కారణంగా అన్నదాతలు కూలీలుగా, వ్యవసాయ క్షేత్రాలు బీడు భూములుగా మారిపోయాయి. వీటిపై చొరవ చూపాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారుల చూపు కమీషన్లకు దాసోహం అయి ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

● ఇక మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇదే ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్నారు. కాగా గత కొన్నాళ్లుగా జనవాసాల మధ్యలో రెడీమిక్స్ ప్లాంట్లను కొన్ని నిర్మాణరంగ సంస్థలు ఏర్పాటు చేయడంతో అపార్టుమెంట్లల్లో నివాసముంటున్న ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం దుమ్ము,దూళితో శ్వాసకోశ వ్యాధులతో రోగాల భారిన పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగుతున్న రెడీమిక్స్ ప్లాంట్లు

● ఇదే విషయంపై ఇటీవల మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు పొల్యూషన్ బోర్డు అధికారుల పిలుపుతో శుక్రవారం వారిని కలిసి సమస్యలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని రెడీమిక్స్ ప్లాంట్లను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను వేడుకొన్నారు. రెడీమిక్స్ లారీలతో గ్రామాల్లో ఉన్న రహదారులు అస్తవ్యస్థంగా మారాయి. దీంతో రాకపోకలతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పొల్యూషన్ బోర్డు నిపుణులకు విన్నవించారు. వారి వాదనలను విన్న పొల్యూషన్ బోర్డు అధికారులు త్వరలోనే మార్గదర్శకాలు వెల్లడిస్తామన్ని తెలిపినట్లు నాయకులు సీతారం, ఉపేంద్రనాథ్‌రెడ్డిలు తెలిపారు. అధికారులకు విన్నవించిన వారిలో ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు అందె లక్ష్మణ్‌రావు, షేక్ ఆరీఫ్, ధన్‌రాజ్, శ్రీకాంత్, మై హోం అవతార్ ప్రతినిధులు గౌతం కృష్ణ, గోపాలరావు, సుబ్బారెడ్డి, నారాయణ, రవి, అప్పారావు, నాగ రాజు, హనుమంతప్ప,సుధాకర్, సురేందర్‌రెడ్డి, సురేష్, రజ్వాని, ప్రతాప్, రామ్, స్వామి, దినేషన్ మనోహర్, అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.

అధికారులు పట్టించుకోవాలి

కొన్నాళ్లుగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మై హోం అవతార్, హాల్ మార్క్ విసినియా అపార్టుమెంట్లలో దాదాపు 1500 మంది జనాభా ఉన్న గృహ సముదాయాల ప్రజలు అక్రమంగా వెలసిన రెడీమిక్స్ ప్లాంట్ల ద్వారా నిత్యం అవస్థలను ఎదుర్కొంటున్నారు. గత కొన్నిరోజులుగా కొన్ని భవన నిర్మాణం సంస్థలకు చెందిన ప్లాంట్లను ఇక్కడ ఏర్పాటు చేసి ప్రజలను అనారోగాలకు గురిచేస్తున్నారు. ఇదే విషయమై గతంలోనూ మున్సిపాలిటీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. దీంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను కలిసి విన్నవించాం.

– అందె లక్ష్మణ్‌రావు, బీఆర్ఎఫ్‌యూ సహయోగ్ ప్రతినిధి

యువకుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్, నవంబర్ 8: రాష్ట్రంలోని యువకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల న్నారు. యువత ఉన్నత విద్య చదువుకున్నప్పటికీ వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.దేశ సంపదను అన్ని రకాలుగా దోచుకుంటున్న కార్పొరేట్ సంపన్నుల ఆస్తులను జాతీయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఖాట్మండులో జరిగే వరల్డ్ పీస్ కౌన్సిల్ మహాసభలకు సుధాకర్

హిమాయత్‌నగర్‌లోని ఐప్సో కార్యాలయంలో సుధాకర్‌ను సత్కరిస్తున్న ఐప్సో నేతలు

హిమాయత్‌నగర్,నవంబర్ 8: నేపాల్ రాజధాని ఖాట్మండులో నేటి (శనివారం) నుంచి 11వరకు జరిగే వరల్డ్ పీస్ కౌన్సిల్ మహాసభలకు అఖిల భారత శాంతి సంఘీ భావ సంఘం(ఐప్సో) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ దేశ ప్రతినిధిగా హాజరు కానున్నారు.శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఐప్సో కార్యాలయంలో పలువురు సుధాకర్‌ను శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాల మధ్య జరిగే యుద్ధాల నివారణకు శాంతిని నెలకొల్పి,ప్రపంచ భద్రత,ఆర్థిక,సామాజిక న్యాయం ,అభివృద్ధి,పర్యావరణం,మానవ హక్కులు వంటి అంశాలపై మహాసభలో తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్, రాష్ట్ర నేతలు వినోద్ రెడ్డి,డాక్టర్ తిప్పర్తి యాదయ్య,మెట్ల జగన్, రామరాజు, కె.నగేష్, అంజన్‌కుమార్, లింగమూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి,జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

కలినరీ ఆర్ట్స్ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 8: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లొమా ఇన్ కలినరీ ఆర్ట్స్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ డిప్లొమా ఇన్ కలినరీ ఆర్ట్స్ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి ఖైరతాబాద్ సీఐ రాజశేఖర్

ఖైరతాబాద్, నవంబర్ 8 : అవినీతి నిర్మూలనలో విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలని ఖైరతాబాద్ సీఐ రాజశేఖర్ అన్నారు. ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ సంయుక్తాధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవినీతి నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాల కంటే భారత్‌లో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, దేశం అభివృద్ధి చెందాలన్నా, అవినీతి అంతం కావాలన్నా విద్యార్థులు, యువత పాత్ర ఎంతో కీలకమైందన్నారు. యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, సమ సమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి డి. రాహుల్, ద్వితీయ బి. రవీందర్, తృతీయ ఈ. శివ సొంతం చేసుకున్నారు. వారికి సీఐ రాజశేఖర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రదానం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీఐ సైదులు, ఎస్సై నాగరాజు, సమైక్య భారతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లను బహూకరిస్తున్న సీఐ రాజశేఖర్ తదితరులు

భక్తి భావన పెంపొందించుకోవాలి

బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్

బాబుల్‌రెడ్డినగర్‌లోని పోచమ్మ దేవాలయంలో ముఖ ద్వార నిర్మాణ పూజల్లో పాల్గొన్న క్యామ మల్లేష్, ఎస్.వెంకటేష్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 8: దేవాలయాల్లో మానసిక ప్రశాంతతతో పాటు భక్తి భావన పెరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో పోచమ్మ దేవాలయం ముఖ ద్వార నిర్మాణ పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్‌తో కలిసి క్యామ మల్లేష్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు తొమ్మిది లక్ష్మలతో దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేస్తే రాబోయే తరం పిల్లలు భక్తి మార్గం వైపు నడుస్తారన్నారు. అదే విధంగా చదువులో కూడా మంచి పురోగతి సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అడికే అర్జున్, వెంకటేష్‌స్వామి, మల్లేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పల్ శ్రీను, లక్ష్మణ్, కిష్టప్ప, మహదేవ్, బెల్లంపల్లి వెంకటేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మినిస్టర్ క్వార్టర్స్‌లో సెల్‌ఫోన్ చోరీ

బంజారాహిల్స్,నవంబర్ 8: మంత్రుల నివాసంలో పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి పీఏ సెల్‌ఫోన్ చోరీకి గురైన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని క్వార్టర్ నెంబర్ 7లో గత నెల 31న దీపావళి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శితోపాటు అక్కడకు వచ్చిన అతడి పీఏ సతీష్‌కుమార్ పూజలు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లేటప్పుడు తన జేబులో చూసుకోగా తన ఫోన్ శ్యామ్‌సంగ్ గెలాక్సీ ఏ-35 ఫోన్ కనిపించలేదు. బాధితుడు సతీష్‌కుమార్ శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నార్సింగిలో వరుస దొంగతనాలు

మణికొండ, నవంబర్ 8 : కొన్నిరోజులుగా వరుసగా నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రధానంగా దేవాలయాలల్లోని హుండీలను టార్గెట్ చేస్తూ దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. పోలీసులు ఠాణాల్లో భూ వివాదాల పరిష్కారానికే అధిక సమయం కేటాయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో దొంగలు వారి పని వారు కానిచ్చేస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. ఇటీవల ఖానాపూర్ గ్రామం లో శుక్రవారం మధ్యాహ్న సమయంలోనే హనుమాన్ ఆలయంలో హుండీని దొంగిలించిన పరిస్థితి. హైదర్షాకోట్, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఇళ్లల్లో చోరీలు చోటుచేసుకున్నాయి. వీటిపై దృష్టి సారించాల్సిన పోలీసులు పాతకేసులను మూసే పనిలోనే నిమగ్నమయ్యారని, దొంగతనాలు జరుగుతున్నాయంటూ బాధితులు ఠాణాకు వస్తే స్పందించడం లేదంటూ వారు వాపోతున్నారు. కొంతకాలంగా నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ పోలీసుల పర్యటన కనిపించకపోవడంతో దొంగ లు రెచ్చిపోతున్నట్లు సమాచారం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ఆ దిశగా ఆలోచనలు చేయకపోవడమే ఇందుకు మరో కారణమంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. సెటిల్‌మెంట్ల కోసం ఇచ్చినంత సమయం దొంగతనాల జరుగకుండా చేపట్టాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో దొంగతనాలు ఊపందుకుంటున్నాయని..ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా కార్తీక వనభోజనాలు

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు సామూహిక కార్తీక మాస వనభోజనాలను జరుపుకుంటున్నామని నిర్వాహకురాలు పద్మ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్‌షిప్ మహాత్మాగాంధీ పార్క్‌లో స్థానిక మహిళలతో కలిసి సామూహిక కార్తీక వనభోజనాలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు. లలిత సహస్రనామం, సౌందర్యలహరి, లింగాష్టకం, శివానందలహరి లాంటి ఆధ్యాత్మిక పరంగా ఏర్పాటు చేసి సంకీర్తనలతో కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సుగుణ, అల్కాపూర్ టౌన్‌షిప్ పరిధిలోని వివిధ నివాస గృహవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. – మణికొండ, నవంబర్ 8

ఘనంగా చర్ పూజలు: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో వైభవంగా చర్ పూజలు ఘనంగా నిర్వహించారు. వేలాది మంది ఉత్తర భారతీయ మహిళలు రెండు రోజులుగా ఉపవాస దీక్షల్లో ఉంటూ భక్తి శ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా సూర్య భగవానుడిని పరమ పవిత్రంగా పూజించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు అడికే రాజు, కాలనీ సభ్యులు బొల్లాసింగ్, మురారి, పండిత్ ప్రవీణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. – మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 8:

ర్యాష్ డ్రైవింగ్....హోంగార్డుకు గాయాలు

ఖైరతాబాద్, నవంబర్ 8 : చలాన్‌ను తప్పించుకునేందుకు ఓ విద్యార్థి ర్యాష్ డ్రైవింగ్ చేసి హోంగార్డును గాయపరిచాడు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం..పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ట్రాఫిక్ పోలీసులు బ్లాక్ ఫిల్మ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతిగా సైలెన్సర్ వచ్చే వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదివే సయ్యద్ ముజారుద్దీన్ నజీర్ (18)కారును తనిఖీ చేసేందుకు హోంగారు సురేశ్ ప్రయత్నించగా, కారును వేగంగా పోనిస్తూ హోంగార్డును ఢీకొట్టాడు. ఆయనకు గాయలయ్యాయి. దీంతో పోలీసులు నిందితుడిని గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నరేందర్‌గౌడ్‌కు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 8: ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రెరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పెండెం నరేందర్‌గౌడ్ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ ఆర్‌కే పవన్ కుమార్ పర్యవేక్షణలో 'నీడ్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్ ఫర్ ఎల్ఐఎస్ ప్రొఫెషనల్స్ ఆఫ్ అకాడమిక్ లైబ్రెరీస్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి నరేందర్ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు.

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన ఆయనను ఈ సందర్భంగా అధ్యాపకులు యాదగిరి , చక్రవర్తి, రవికుమార్, దుర్గాప్రసాద్, రాజాగౌడ్ తదితరులు అభినందించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 8: గగన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీర్ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలిపురం ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 వరకు పారిశ్రామికవాడ, మధుబన్ కాలనీ, పద్మశాలిపురం, ఆప్కో కాలనీ, టీఎన్‌జీవోస్ కాలనీ, శ్రీరామ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు జల్‌పల్లి పారిశ్రామికవాడ, జీవీ శివాజీనగర్, శివాజీనగర్ పారిశ్రామికవాడ తదితర ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు. మరమ్మతుల కారణంగా ఈ కోతలు విధిస్తున్నామని విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

జూబ్లీహిల్స్ పరిధిలో..

జూబ్లీహిల్స్: విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణ పనుల కారణంగా శనివారం 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- కమాండ్ కంట్రోల్ సబ్‌స్టేషన్.. వేమిరెడ్డి, బంజారా గ్రీన్ కాలనీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం1 గంట వరకు..
- ఎమ్మెల్యే కాలనీ సబ్‌స్టేషన్ కలింగ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు..
- యూసుఫ్‌గూడ సబ్‌స్టేషన్ ప్లెసెంట్ వ్యాలీ, పోలీస్ లైన్స్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు..
- ఎస్‌పీటీఐ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.
- దీంతోపాటు రోడ్డు నంబర్-13 సబ్‌స్టేషన్ స్టార్ హాస్పటల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు..
- ఎల్‌వీ ప్రసాద్ సబ్‌స్టేషన్ రోడ్డు నంబర్-14 ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు..
- ప్రశాసన్ నగర్ సబ్ స్టేషన్ నందగిరి హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు..
- ఫిలింనగర్ సబ్‌స్టేషన్ భారతీయ విద్యాభవన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12:30 గంటల వరకు..
- అపోలో ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుంచి 1 గంట వరకు..
- ప్రశాసన్ నగర్ సబ్‌స్టేషన్ జర్నలిస్ట్ కాలనీ ఫీడర్‌తో పాటు టోలిచౌకి సబ్ స్టేషన్ హనుమాన్ టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల వరకు..
- రోడ్డు నంబర్-86 ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల వరకు..
- రోడ్ నంబర్-12 సబ్ స్టేషన్ ఎన్‌బీటీ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి 3 గంటల వరకు..
- ఎమ్మెల్యే కాలనీ సబ్‌స్టేషన్ లోటస్ పాండ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 3:30 గంటల వరకు..
- రవీందర్ సొసైటీ సబ్‌స్టేషన్ కాకతీయ హిల్స్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ గోపి తెలిపారు.

నూతన రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

ప్రగతినగర్ కాలనీలో స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

జూబ్లీహిల్స్,నవంబర్ 8 : ప్రగతినగర్ కాలనీలో నూతన సీసీ రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానికుల ఫిర్యాదు మేరకు ప్రగతినగర్ కాలనీలో పర్యటించి సీసీ రోడ్లు, వీధి దీపాల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆదేశాల మేరకు యూసుఫ్‌గూడ డివిజన్‌ను సమస్యల రహిత డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక గణేష్ టెంపుల్ ఎదురుగా ఉన్న రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేసి మంజూరుకు పంపించాలని న్యాక్ ఏఈ వెంకటేష్‌ను ఆదేశించారు. అదేవిధంగా వెలగని వీధి దీపాలు తొలగించి కొత్త దీపాలు వెంటనే ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్‌దాస్, ప్రగతి నగర్ అసోసియేషన్ సభ్యులు రాజ్‌గోపాల్, వెంకటరత్నం, సుశీల, నిర్మల, మురళి, అశోక్, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు అమ్మాజీ, నాగ, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఓటరు సవరణ

పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక క్యాంప్‌లు

జూబ్లీహిల్స్, నవంబర్ 8 : ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025లో భాగంగా నవంబర్ 9,10 తేదీలలో స్పెషల్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో శని, ఆదివారాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్ ఓలు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించనున్నారు. జనవరి 1-2025కు 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ముందుగా తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. నూతన ఓటరు నమోదుకు ఫారం-6, అభ్యంతరాల నమోదుకు ఫారం-7 తో పాటు నివాస గృహాలు, చిరునామాల మార్పులు.. చేర్పులు, కొత్త ఎపిక్ నంబర్లు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫారం-8 దరఖాస్తులను ఆయా బూత్‌లలో స్వీకరించనున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు నవంబర్ 28 వరకు ఆఫ్‌లైన్‌లో ఈ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఓటరు జాబితా సవరణకు నేడు, రేపు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని జూబ్లీహిల్స్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా తెలిపారు.

'ఎంసీఏ' రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 8: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంసీఏ (రెండేళ్ల కోర్సు) పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడు